Eenadu Dt 17/05/18.









నగరంలో మెట్రో రైలు వచ్చాక ప్రధాన రోడ్లపై విభాగినులకు మరింత అందం వచ్చింది. పచ్చటి మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. కూడళ్లలో ఫౌంటెయిన్‌లు దర్శనమిస్తున్నాయి. ఇందులో భాగంగా లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయం ఎదుట మెట్రో రైలు స్తంభాల మధ్య పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టారు. బుధవారం కూలీలతో మొక్కలు నాటించారు.